సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.

శాఖ కార్యాలయం: ఫ్లాట్ నెం. 101/1, ఫస్ట్ ఫ్లోర్, ఆక్స్‌ఫర్డ్ ప్లాజా, సరోజినీ దేవి రోడ్, సికింద్రాబాద్-500 003. టెలి: 040-27806002

డిమాండ్ ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద)

SARFAESI యాక్ట్, 2002 క్రింద మీలోని ప్రతి ఒక్కరిపై కంపెనీ చర్యలు చేపట్టడం జరుగుతుందని దిగువ వివరించిన పార్టీలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా మీలోని ప్రతి ఒక్కరికి విడిగా పంపబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీరు దిగువ తెలిపిన బకాయి మొత్తాన్ని ఉమ్మడిగా మరియు విడివిడిగా చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మీ ఇరువురిని/అందరిని కోరడమైనది. విఫలమైనచో కంపెనీ సదరు చట్టం క్రింద పేర్కొన్న విధంగా వడ్డీ మరియు వ్యయాలతో తమ బకాయిలను రాబట్టుకొనుటకు SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు సంక్రమించిన అన్ని లేదా ఏవైనా అధికారాలను వినియోగించుకుని ముందుకు సాగుతుంది. కంపెనీకి లభించే ఏదైనా ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ ప్రకటన మీకు ఉద్దేశించబడినదని తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు & చిరునామా	ఫైల్ నెం. మొత్తం (బకాయి రూ.)	సెక్యూర్డ్ ఆస్తి వివరణ
1	శ్రీ శ్రీనివాస్ బొగ్గుల (రుణగ్రహీత), శ్రీమతి సరళ బేగం (సహ-రుణగ్రహీత) ఇరువురి నివాసం: ఇం. నెం. 3-36-271/బి, సంజీవయ్య కాలనీ, న్యూబ్లాక్, ఇమ్మాన్యుయల్, హైస్కూల్, వెస్ట్ మారేడ్‌పల్లి, హైదరాబాద్-500026	ఫైల్ నెం. 60013201 బకాయి మొత్తం రూ. 20,93,666/- (ఇరవై లక్షల తొంభై మూడు వేల ఆరు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) (04.04.2024 నాటికి) మరియు వాస్తవ చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ, వ్యయం & ఇతర చార్జీలు మొ॥ ఏవైనా వాటితోపాటు.	జాయింట్ సబ్ రిజిస్ట్రార్-11, మల్కాజ్‌గిరి మరియు జిల్లా రిజిస్ట్రార్, రంగారెడ్డి ఈస్ట్, రంగారెడ్డి జిల్లా అధికార పరిధిలోని, మల్కాజ్‌గిరి సర్కిల్ & మండలం, GHMC పరిధిలో ఉన్న, ఓల్డ్ సఫీల్‌గూడ వద్ద గల 1200 చ.అడుగుల ఆర్‌సిసి ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ బిల్డప్ ఏరియా కలిగిన, సెమీ ఫినిష్డ్ బిల్డింగ్, 160 చ.గజాలు లేదా 133.76 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 414/1లోని ప్లాట్ నం. 47 భాగంలో నం. 30-276/13/47 గల నివాసిత ఇల్లు యొక్క ఉత్తర పోర్షన్ యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం. 48, దక్షిణం: ప్లాట్ నం. 47 భాగం, తూర్పు: 30' వెడల్పు రోడ్, పశ్చిమం: ప్లాట్ నం. 42. ఇది SRO మల్కాజ్‌గిరి, టైటిల్ డీడ్ నం. 1390/2014లో మరింత పూర్తిగా, క్షుణంగా, వివరించబడినది.

నోటీస్ తేది : 04/04/2024

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి.

సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.

శాఖ కార్యాలయం: ఫ్లాట్ నెం. 101/1, ఫస్ట్ ఫ్లోర్, ఆక్స్‌ఫర్డ్ ప్లాజా, సరోజినీ దేవి రోడ్, సికింద్రాబాద్-500 003, టెలి: 040-27806002.

డిమాండ్ ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద)

SARFAESI యాక్ట్, 2002 క్రింద మీలోని ప్రతి ఒక్కరిపై కంపెనీ చర్యలు చేపట్టడం జరుగుతుందని దిగువ వివరించిన పార్టీలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా మీలోని ప్రతి ఒక్కరికి విడిగా పంపబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీరు దిగువ తెలిపిన బకాయి మొత్తాన్ని ఉమ్మడిగా మరియు విడివిడిగా చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మీ ఇరువురిని/అందరిని కోరడమైనది. విఫలమైనచో కంపెనీ సదరు చట్టం క్రింద పేర్కొన్న విధంగా వడ్డీ మరియు వ్యయాలతో తమ బకాయిలను రాబట్టుకొనుటకు SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు సంక్రమించిన అన్ని లేదా ఏవైనా అధికారాలను వినియోగించుకుని ముందుకు సాగుతుంది. కంపెనీకి లభించే ఏదైనా ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ ప్రకటన మీకు ఉద్దేశించబడినదని తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు & చిరునామా	ఫైల్ నెం. మొత్తం (బకాయి రూ.)	సెక్యూర్డ్ ఆస్తి వివరణ
1	శ్రీ సంజీవ రెడ్డి ఏదుల్ల (రుణగ్రహీత), ప్లాట్ నెం. 501, చంద్రపురి కాలనీ, ఎల్.బి.నగర్, హైదరాబాద్-500 074. శ్రీమతి లలిత రెడ్డి ఎద్దుల (సహ-రుణగ్రహీత), ప్లాట్ నెం. G10, బి-బ్లాక్, గ్రీన్‌హిల్స్ కాలనీ, ఎల్.బి.నగర్, హైదరాబాద్-500 074.	ఫైల్ నెం. 60011641 బకాయి మొత్తం రూ. 5,49,054/- (ఐదు లక్షల నలభై తొమ్మిది వేల యాభై నాలుగు రూపాయలు మాత్రమే) (06-05-2024 నాటికి) మరియు వాస్తవ చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ, వ్యయం & ఇతర చార్జీలు మొ॥ ఏవైనా వాటితోపాటు.	GHMC, ఎల్.బి.నగర్ సర్కిల్ మరియు రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా సరూర్‌నగర్ పరిధిలోని, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, మన్సూరాబాద్ గ్రామం, రోడ్ నెం. 5, చంద్రపురి కాలనీ వద్దగల సర్వే నెం. 56/Bలోని ప్లాట్ నెం.లు 16 & 17లో 925 చ.గజాల మొత్తంలో 27 చ.గజాలు లేదా 22.57 చ.మీటర్ల విస్తీర్ణపు అవిభాజ్య వాటా భూమితోపాటు 905 చ.అడుగుల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలతో సహా) కలిగిన చందన హోమ్స్‌లోని మున్సిపల్ ఇంటి నెం. 3-8-120/501గా మదింపు చేయబడిన ఐదవ అంతస్తు, ప్లాట్ నెం. 501 యావత్తు. **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం. 8, తూర్పు: సర్వే నెం. 57లో పొరుగువారి భూమి, పడమర: 40 వెడల్పు రోడ్. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్ & ఖాళీ, పడమర: ఖాళీ. ఇది SRO, సరూర్‌నగర్, టైటిల్ డీడ్ నెం. 7192/2012లో మరింత పూర్తిగా. క్షుణ్ణంగా వివరించబడినది.

నోటీసు తేది : 06/05/2024

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి.

కుత్బుల్లాపూర్‌లో పెట్రేగుతున్న భూ మాఫియా

కాంగ్రెస్ పార్టీ అధికారంలో పెరుగుతున్న ఘటనలు

తాజాగా డీ. పోచంపల్లిలో మూకల హల్‌చల్

దుండిగల్, మే 22: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ల్యాండ్ మాఫియా రెచ్చిపోతోంది. చిన్న చిన్న వివాదాలను అడ్డుపెట్టుకుని మాఫియా మూకలు భూ యజమానులపై దౌర్జన్యాలకు దిగుతున్నారు. తాజాగా దుండిగల్ మున్సిపాలటీ పరిధిలోని దొమ్మరపోచంపల్లిలో బుధవారం జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందని బాధితులు చెబుతున్నారు. బాధితుల కథనం ప్రకారం.. దొమ్మర పోచంపల్లి (డీ.పోచంపల్లి)గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 183/పీ,121/పీ,187/పీ,188/పీ.. లోని సుమారు 20 ఎకరాల ప్రైవేట్ భూమిని నిజాంపేటకు చెందిన ఓ వ్యక్తి కొనుగోలు చేశాడు. మూడేండ్ల కిందట అదే భూమిని త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ సంస్థ సదరు వ్యక్తి నుంచి కొనుగోలు చేసి, ల్యాండ్‌మార్క్-5 పేరుతో వెంచర్ చేసింది. గత ఆరు నెలలుగా అందులో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అయితే, ఆ స్థలం తమదంటూ స్థానికులైన వంపుగూడెం సురేందర్ రెడ్డి, వంపుగూడెం మాధవరెడ్డి, పీసరి మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సైట్ వద్దకు వెళ్లి బెదిరింపులకు దిగుతున్నారు. ఈ విషయంలో నిర్మాణ సంస్థ పలుమార్లు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పట్టించుకోకపోవడంతో మరింత రెచ్చిపోయిన సురేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, మహేందర్‌రెడ్డి, మిన్నుసింగ్ మరో 40 మంది రౌడీలతో కలిసి బుధవారం దౌర్జన్యంగా సైట్‌లోకి ప్రవేశించారు. అక్కడ పనులు చేయిస్తున్న సైట్ ఇన్‌చార్జి పి.ప్రతీశ్‌కుమార్‌తో పాటు కూలీలపై ఇనుప రాడ్లతో దాడులకు దిగారు. దీంతో కూలీలు అక్కడి నుంచి పారిపోగా.. రౌడీగ్యాంగ్ దాడిలో ప్రతీశ్‌కుమార్ గాయపడ్డాడు. పైగా ప్రతీశ్‌కుమార్‌ను కులం పేరుతో దూషించారు. దీంతో బాధితులు దుండిగల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేయగా.. పోలీసులు పట్టించుకోకపోవడంతో సీపీ కార్యాలయానికి వెళ్లారు. సీపీ సూచనతో మేడ్చల్ ఏసీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని దుండిగల్ ఇన్‌స్పెక్టర్ పేర్కొనడం గమనార్హం.

ల్యాండ్‌మార్క్-5 వద్ద సైట్ ఇన్‌చార్జి, కూలీలపై దాడులకు తెగబడుతున్న రౌడీ గ్యాంగ్

బెదిరిస్తున్నారు.. న్యాయం చేయండి

ఈ కేసు విషయంలోనే బౌరంపేటకు చెందిన రైతులు మాత్రం మరోలా చెబుతున్నారు. త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నేతతో కలిసి తమపై బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ కంసమ్మ, కృష్ణారెడ్డి ఆరోపిస్తున్నారు. సర్వేనంబర్ 188, 187, 189లోని రెండు ఎకరాల 32 గుంటల వ్యవసాయ భూములను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. తాము ఏర్పాటు చేసుకున్న ప్రీ కాస్ట్ ప్రహరీని రౌడీలతో కలిసి కూల్చివేశారని తెలిపారు. త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ నిర్మాణ దారుల నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరారు. ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

పంజాగుట్ట పీఎస్ ముందే స్కూటర్ దగ్ధం

ఆలస్యంగా గుర్తించిన సిబ్బంది

ఖైరతాబాద్, మే 22 : ఒకప్పుడు దేశంలోనే రెండో అత్యుత్తమ పోలీస్ స్టేషన్ అది. గత కొన్ని సంవత్సరాలుగా ఆ చరిత్ర మసకబారుతూ వచ్చింది. గతేడాది ఓ మాజీ ఎమ్మెల్యే కొడుకును యాక్సిడెంట్ కేసు నుంచి తప్పించే క్రమంలో ఇన్‌స్పెక్టర్ అరెస్టుతో పాటు మొత్తం సిబ్బందినే బదిలీ చేసిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా బుధవారం పట్టపగలే పంజాగుట్ట పీఎస్ ఎదుట పార్కింగ్ స్థలంలో పార్క్ చేసిన ఓ ద్విచక్రవాహనం అగ్నికి ఆహుతైంది. పోలీస్ స్టేషన్ డ్యూటీలో సిబ్బంది ఉన్నా.. వాహనం పూర్తిగా దగ్ధమయ్యే వరకు ఎవరూ గమనించలేదు. దీంతో సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మరోసారి వెలుగు చూసింది. ఆలస్యంగా గుర్తించిన పోలీసులు.. ఆ వాహన యజమాని వివరాలను సేకరించారు. వివరాల్లోకి వెళితే.. పంజాగుట్ట పోలీసు స్టేషన్ ఎదుట ఓ వ్యక్తి స్కూటర్‌ను పార్క్ చేసి వెళ్లాడు. అయితే, ఆ బైకు అనుమానాస్పద స్థితిలో కాలిపోయింది. ఆ సమయంలో ఇన్‌స్పెక్టర్‌తో సహా సిబ్బంది అంతా పీఎస్‌లోనే ఉన్నారు. దట్టమైన మంటలు, పొగలు వచ్చినా ఎవరూ గమనించలేదు. ఆలస్యంగా ఓ సిబ్బంది గుర్తించి.. మిగతా వారికి సమాచారమివ్వగా అప్పటికే పూర్తిగా కాలిపోయింది. విచారణ చేపట్టిన పోలీసులు.. అంబర్‌పేటకు చెందిన మహ్మద్ హమీద్ వాహనంగా గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమాస్తుల కేసులో బెయిల్ పిటిషన్ డిస్మిస్

నాంపల్లి కోర్టులు, మే 22 (నమస్తే తెలంగాణ): హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణకు చెందిన ముగ్గురు బినామీలు గోదవర్రి సత్యనారాయణమూర్తి అలియాస్ జీఎస్ఎన్ మూర్తి, పెంట భరత్‌కుమార్, పెంట భరణికుమార్‌ల తరపున దాఖలు చేసిన బెయిల్ పిటిషను డిస్మిస్ చేస్తూ ఏసీబీ కోర్టు జడ్జి మహ్మద్ అఫ్రోజ్ అక్తర్ బుధవారం తీర్పును ప్రకటించారు. బెయిల్ మంజూరు చేయరాదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) చేసిన వాదనలతో ఏకీభవించిన కోర్టు.. బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. విచారణ కొనసాగుతున్న తరుణంలో బెయిల్ మంజూరు చేసే అవకాశం లేదని కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఆ యూట్యూబ్ చానల్‌పై చర్యలు తీసుకోవాలి

ఖైరతాబాద్, మే 22: గేమింగ్ యాక్ట్‌లో కేసు నమోదైతే జుగుప్సాకరమైన హెడ్డింగ్‌లతో ఓ యూట్యూబ్ చానల్ తనపై అసత్యపు ఆరోపణలు చేసి తమ కుటుంబం పరువుతీసిందని, ఆ చానల్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మణికొండ చిత్రపురికాలనీకి చెందిన కంభంపాటి మాధవి వాపోయారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె గోడు వెల్లబోసుకున్నారు. పిల్లలు హైదరాబాద్‌లో చదువుతుండటంతో గతేడాది ఆగస్టులో నగరానికి వచ్చానన్నారు. గత నెల 29న ఖాజాగూడలోని తన సోదరి ఇంటికి వెళ్లిన క్రమంలో అక్కడ పేకాట ఆడుతున్నారని ఆరోపిస్తూ ఎస్ఓటీ పోలీసులు తన సోదరి ఇంట్లో తనిఖీలు చేసి తొమ్మిది మందిపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారన్నారు. ఈ ఉదంతాన్ని ఓ యూట్యూబ్ చానల్ వక్రీకరిస్తూ తనపై వ్యక్తిగత జీవితం గురించి లేనిపోని ఆరోపణలు చేస్తూ తంబ్‌నైల్స్, హెడ్డింగ్‌లు పెట్టి అవమానించారన్నారు. వెంటనే ప్రసారాలు నిలిపివేయాలని ఆ చానల్ యాజమాన్యం, యాంకర్‌ను బతిమిలాడినా కనికరించలేదన్నారు. ఇలాంటి ఆరోపణల వల్ల చదువుకుంటున్న తన పిల్లల వ్యక్తిగత జీవితాలతో పాటు వారి చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఆ చానల్ యాంకర్‌పై ఈ నెల 16న ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారన్నారు. త్వరలోనే ఆ చానల్‌పై పరువు నష్టం దావావేస్తానని, త్వరలోనే సీఎంను కూడా కలుస్తామని తెలిపారు.

న్యాయమూర్తి పేరుతో.. పోలీసులకు ఫోన్.. యువకుడి అరెస్టు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 22 : హైకోర్టు న్యాయమూర్తి పేరుతో పోలీసులకు ఫేక్ ఫోన్‌కాల్స్ చేసిన యువకుడిని కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు, డీఐ మధుసూదన్ కథనం ప్రకారం.. కృష్ణా జిల్లాకు చెందిన గొట్టిపాటి సందీప్ (28) డిప్లమా పూర్తి చేసి స్వగ్రామంలోనే ఉంటున్నాడు. అతడికి పరిచయమున్న దీప్తి అనే అమ్మాయి ఉద్యోగ అన్వేషణలో భాగంగా హైదరాబాద్‌లోని ఓ కన్సల్టెన్సీలో డబ్బులు కట్టి మోసపోయింది. కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విచారణ చేస్తున్నారు. కన్సల్టెన్సీ చేసిన మోసాన్ని దీప్తి ఇటీవల సందీప్‌తో చెప్పింది. ఏపీ హైకోర్టు న్యాయమూర్తితో తనకు పరిచయం ఉన్నదని.. న్యాయమూర్తితో పోలీసులకు ఫోన్ చేయించి త్వరగా న్యాయం జరిగేలా చేస్తానని ఆమెకు సందీప్ మాయమాటలు చెప్పాడు. ఈ క్రమంలోనే దీప్తి వద్ద రూ.50 వేలు వసూలు చేశాడు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తిలా మాట్లాడేందుకు.. సందీప్ తన సెల్‌ఫోన్‌లో స్వరాన్ని మార్చే మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌లోని ఎస్సై, డీఐ, సీఐలకు అనేకసార్లు ఫోన్‌చేసి ఏపీ హైకోర్టు న్యాయమూర్తిలా మాట్లాడుతూ... దీప్తికి సంబంధించిన కేసును త్వరగా పూర్తి చేయాలని, ఆమెను మోసం చేసిన కన్సల్టెన్సీ నిర్వాహకులను అరెస్ట్ చేసి చర్యలు చేపట్టాలని ఒత్తిడి చేస్తున్నాడు. న్యాయమూర్తి పేరుతో వస్తున్న ఫోన్‌కాల్స్‌పై అనుమానం వచ్చిన పోలీసులు విచారణ చేయగా.. ఫేక్ ఫోన్ కాల్స్‌గా గుర్తించారు. హైకోర్టు న్యాయమూర్తికి ఏ మాత్రం సంబంధం లేని వ్యక్తి సందీప్ అని, మొబైల్ యాప్‌తో న్యాయమూర్తిలా ఫేక్ ఫోన్‌కాల్స్ చేస్తున్నట్లు నిర్ధారించారు. బుధవారం సందీప్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

నల్సార్‌లో.. మిలోన్ బెనర్జి సెంటర్ ఫర్ ఆర్బిట్రేషన్

శామీర్‌పేట, మే 22: వాణిజ్య సంబంధిత అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి ఆర్బిట్రేషన్ ఒక ప్రధాన విధానమని సీనియర్ న్యాయవాది గౌరబ్ బెనర్జీ, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావులు అభిప్రాయపడ్డారు. శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీ క్యాంపస్‌లో బుధవారం మిలోన్ కే బెనర్జీ సెంటర్ ఫర్ ఆర్బిట్రేషన్ లా ప్రారంభోత్సవంలో పరస్పర అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశానికి 1992- 96, 2004, 2009వ సంవత్సరాల్లో అటార్నీ జనరల్‌గా పని చేసిన దివంగత మిలోన్ బెనర్జీ జ్ఞాపకార్థం నల్సార్‌తో ఈ విద్య కేంద్రాన్ని నల్సార్‌లో ఆరంభించడం జరుగుతున్నదన్నారు. ఆర్బిట్రేషన్ లా అంటే ఒక వివాదాన్ని న్యాయ శాస్త్ర సూత్రాలకు అనుగుణంగా ఇరు పక్షాలు తమకు ఆమోదయోగ్యమయ్యే న్యాయ కోవిదుల ముందుకు తీసుకుపోయి పరిష్కరించుకునే విధానమన్నారు. వాణిజ్య సంబంధ అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి ఆర్బిట్రేషన్ ఒక ప్రధాన విధానంగా ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. త్వరలో ప్రారంభం కాబోయే ఈ ఆర్బిట్రేషన్ రీసెర్చ్ సెంటర్‌కు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రోహింటన్ ఫాలీ నారిమన్ చైర్‌గా, సీనియర్ న్యాయవాది రితిన్ రాయ్ కో చైర్‌గా, గౌరబ్ బెనర్జీ ఈ కేంద్రానికి కావాల్సిన నిధులు అందించే దాత (పోషకుడు)గా, రీసెర్చ్ బోర్డ్‌లో పరిశోధక తోడ్పాటు కోసం నల్సార్ పూర్వ విద్యార్థులు డాక్టర్ అమిత్ జార్జ్ డైరెక్టర్‌గా, శ్రేయా పారిఖ్, చాంద్ చోప్రా అసోసియేట్ డైరెక్టర్లుగా ఉంటారని పేర్కొన్నారు.

నల్సార్‌లో మిలోన్ కే బెనర్జీ సెంటర్ ఫర్ ఆర్బిట్రేషన్ లా ఏర్పాటుకు పరస్పర ఒప్పందం చేసుకుంటున్న సీనియర్ న్యాయవాది గౌరబ్ బెనర్జీ, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావులు

జిల్లా రమణారావు

పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా రమణారావు

వనస్థలిపురం, మే 22: టీ పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా జిల్లా రమణారావు నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులను జారీ చేశారు. రమణారావు రెండు దశాబ్దాలుగా న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటామన్నారు. ప్రజల్లో న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచేందుకు కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన సీఎం రేవంత్‌రెడ్డి, లీగల్ సెల్ చైర్మన్ అశోక్‌గౌడ్, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

బొల్లారం కంటోన్మెంట్ దవాఖాన ఎదుట ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులు

చెట్టు విరిగి పైనపడిన ఘటనలో దవాఖాన ఎదుట

బంధువుల ఆందోళన

అంబులెన్స్‌లో సరళా దేవి

బొల్లారం, మే 22: బొల్లారం కంటోన్మెంట్ దవాఖానలో చెట్టు విరిగి పైనపడి మృతి చెందిన రవీందర్, తీవ్ర గాయాలైన సరళా దేవి కుటుంబానికి కంటోన్మెంట్ బోర్డు అధికారులు, ఆస్పత్రి వర్గాలు న్యాయం చేయాలంటూ బంధువులు, వారి కుమార్తెలు బుధవారం దవాఖాన ఎదుట ఆందోళన చేశారు. ఈ మేరకు తీవ్ర గాయాలైన సరళా దేవికి గాంధీ ఆస్పత్రిలో సరైన వైద్యం అందడం లేదంటూ ఆమెను అంబులెన్స్‌లో తీసుకొచ్చి ఆందోళనకు దిగారు. కంటోన్మెంట్ బోర్డు అధికారులు, ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే రవీందర్ మృతి చెందాడని మండిపడ్డారు. సరళా దేవికి ప్రైవేటు దవాఖానలో వైద్యం అందించాలని, వారి కుమార్తెల్లో ఒకరికి ఉద్యోగంతో పాటు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న బోర్డు అధికారులు రాజ్‌కుమార్, సూపరింటెండెంట్ రామకృష్ణ స్పందిస్తూ.. సరళా దేవికి ప్రైవేటు దవాఖానలో నాణ్యమైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మృతి చెందిన రవీందర్ కుటుంబానికి న్యాయం చేసేందుకు బోర్డు ఉన్నతాధికారులతో చర్చించి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

నిజాయితీ చాటుకున్న హోంగార్డు

బాధితుడికి బ్యాగును అప్పగిస్తున్న హోంగార్డు నారాయణరెడ్డి

కాచిగూడ, మే 22: రోడ్డుపై పోగొట్టుకున్న నగదు ఉన్న బ్యాగు, ఖరీదైన సెల్‌ఫోన్లను బాధితుడికి అప్పగించిన కాచిగూడ ట్రాఫిక్ హోంగార్డు ఎస్.నారాయణరెడ్డి నిజాయితిని చాటుకున్నారు. కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ కథనం ప్రకారం.. మల్లేశ్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కోరంటి నుంచి హిమాయత్‌నగర్ వైపు వెళ్తుండగా మార్గమధ్యలో ఉన్న తెలంగాణ యువతి మండలి వద్ద రోడ్డుపై నగదు, ఖరీదైన 2 సెల్‌ఫోన్లు, ఇతర పత్రాలు ఉన్న బ్యాగు పడిపోయింది. సమీపంలోనే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హోంగార్డు ఎస్.నారాయణ రెడ్డి రోడ్డుపై ఉన్న బ్యాగును గమనించాడు. బ్యాగులో ఉన్న ఫోన్ సహాయంతో బాధితుడికి గుర్తించి అతడికి బ్యాగును అందజేశాడు. హోంగార్డు నిజాయితిని మెచ్చుకుని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు, సిబ్బంది అభినందించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
O. S. No. 144 OF 2022
&
I.A. NO.686 OF 2022
&
I.A.NO.687 OF 2022

Between:
Jetta Sudhakar and 3 others
... Plaintiffs/Petitioners
AND
C.V. Sudhakar Rao and Anr.
...Defendants/Respondents

To,
Madireddy Madhusudhan Reddy, S/o. Late M. Nagi Reddy, Aged about 54 Years, Occ: Business, R/o. H.No. 1-7-154/101, Vamshi Nivas, Kamalanagar, ECIL Post Hyderabad, 500062.
...DEFENDANT/RESPONDENT No.2

Please take Summons and Notices that the above named the PLAINTIFF have instituted a suit against you for seeking a relief of Declaration to declare the Plaintiffs as the owners and possessors of agricultural land known as Salmarla Chelka admeasuring Ac. 0-14 Gts in Sy. No. 270 Part Southern Portion), situated at Bogaram Village, Keesara Mandal, Medchal Malkajgiri District and recovery of possession in respect to the land as mentioned above. Along with the captioned suit the Plaintiff had also filed two applications under Order XXXIX Rule 1 and 2 vide I.A. No.686 of 2022 and I.A. No. 687 of 2022 seeking reliefs from alienating and changing the nature of the above property. The said suit along with I.A's is posted to 12.06.2024 for your appearance and for Written Statement & Counters (if any). Therefore, make it convenient to present yourself either in person or through authorized agent or advocate before the above-mentioned court at 10-30 A.M on 12.06.2024. Otherwise, the matter will be decided in ex-parte in your absence.

(BY ORDER OF THE COURT)
M/s. K. Raghava Ramana, Advocates
O/o. 401, 4th Floor, KVR Bhagavathi Pride, Street No.6, Advocates Colony, Himayathnagar, Hyd-500029, Telangana.
Counsel for Plaintiffs.